
అడల్ట్స్ ఓన్లీ కథ A

# చూడాలని వుంది!!

**వంశీ**

భద్రాద్రితీరంలో గోదావరి మంద్రంగా ముందుకు సాగిపోతోంది. సాయం సంధ్య జిలుగు వెలుగులు గోదావరిలో ప్రతిఫలించి అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరిస్తున్నాయి. సాయం సూరీడు పడమటి కాంత అధరాలను చుంబిస్తూ క్రమంగా ఆమె కౌగిట్లో కరిగిపోతున్నాడు. రాముని సన్నిధానంలోని మంగళ వాద్య ధ్వనులను సాయంకాలపు గాలులు మెల్లగా మోసుక వస్తున్నాయి. గోదావరి సైకత వేదికలపై కూర్చుని ప్రకృతి, అందాలను ఆస్వాదిస్తూ, ఊసులు పంచుకుంటున్న అందాల జంటలు పరవశించిపోతున్నాయి.



''మానసా, ఈ సంధ్య వెలుగుల్లో నీవెంత అందంగా వున్నావో తెలుసా?'' ఆమె వైపు తదేకంగా చూస్తూ అన్నాడు మోహన్.

''ఎంత అందంగా వున్నాను?'' మానస నవ్వుతూ అంది.

''చెప్పలేనంత'' కళ్లు పెద్దవి చేస్తూ అన్నాడు మోహన్.

''ఈ శారీ నీకు నచ్చే రంగని కొన్నాను, బాగుందా''

''సూపర్. ఎన్ని ఫ్యాషన్ దుస్తులు మారినా, చీరకున్న హుందాతనం ఎప్పటికీ మారదనుకుంటాను. నిజానికి నీలాగా సౌష్ఠవం వున్నవాళ్ళు చీరలోనే ఇంకా అందంగా, సెక్సీగా కూడా కన్పిస్తారు'' మోహన్ కాంప్లిమెంట్ యిచ్చాడు.

''ఈ అందాలన్నీ పెళ్లయ్యాక నీ సొంతమేగా''

''అప్పటిదాకా నీవక్కడా, నేనిక్కడా.. ఇంతే సంగతులా?''

''కోపం వచ్చిందా, ముందు ఏదైనా జాబ్ చూడు మోహన్. నేను నీ కోసమే వున్నాను. నా గురించి ఆలోచిస్తూ టైమ్ పాడుచేసుకోవద్దు. నీకు ఎంత త్వరగా జాబ్ దొరికితే, మనిద్దరం అంత త్వరగా మేరేజ్ చేసుకోవచ్చు. మోహన్ నా మాట విను, జాబ్ కోసం సిన్సియర్గా ట్రై చెయ్''

''మానసా, ఒక్కరోజు కూడా నిన్ను చూడకుండా, వుండలేకపోతున్నాను. నీవేమో టచ్ మీ నాట్ అన్నట్లుగా వ్యవహరిస్తావు'' చిరాగ్గా అన్నాడు మోహన్.

''మోహన్ మనిద్దరం మేజర్లమే. మన ప్రేమ మన రెండు కుటుంబాలకూ తెలుసు. ఇంత వయసు వచ్చిన మనం ఒకరి సంపాదనపై ఆధారపడి బ్రతకడం ఏం బావుంటుంది. ప్రస్తుతం నేను చేసే జాబ్‌కు యిస్తున్న సాలరీ మనిద్దరికీ ఎటూ సరిపోదు. నేను జాబ్ చేస్తూ నీవు ఖాళీగా వుండడం, మొదట్లో పెద్దగా ఏమీ అన్పించకపోయినా, రాను రాను అది కాపురంలో సమస్యలను సృష్టిస్తుంది. ఒకరికొకరం ఇంత అపురూపంగా కన్పించే మనమే రేపు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ నరకం అనుభవిం

చాల్సి వుంటుంది. మనిషికి ప్రేమ అవసరమే కానీ, అంతకంటే ముఖ్యమైనది తిండి. రెండు రోజులు తిండి లేకుండా పస్తులుండాల్సి వస్తే, ఇంత ప్రగాఢ మైన ప్రేమ కూడా ఆవిరైపోతుంది. ఇది జీవిత సత్యం'' చెప్పడం ఆపి మోహన్ వైపు చూస్తూండిపో యింది మానస.

''అయిపోయిందా, లెక్చర్. ఇంతకూ రెండు రోజులు పస్తులుంటే తప్ప ఏదైనా అర్థం కాదంటావ్'' ఇసుకలో వున్న చిన్న చిన్న రాళ్లను చేతిలోకి తీసుకొని విసిరివేస్తూ అన్నాడు మోహన్.

''అవును, ఉండి చూడండి తెలుస్తుంది''

''ఉంటే, నాకేమిస్తావ్''

''ఏం కావాలంటే అది''

''మాట తప్పవద్దు''

''రెండు రోజులు ఉపవాసం వుంటే ఏది కావా లన్నా యిస్తావన్నమాట''

''యిస్తానన్నాగా''

''సరే, నాకు ఒక కోర్కె వుంది''

''చెప్పు ఏంటది?''

''చూడాలనుంది''

''ఏంటది?''

''ప్రతి మగాడు చూడాలనుకునేదే, నిన్ను న్యూడ్‌గా, నగ్నంగా, పూర్తి నగ్నంగా..''

''అంతేనా..'' కవ్వింపుగా చూసింది.

''ఆ అందాలన్నీ నా సొంతం చేయాలి. సరేనా..ఆరోజు..నిన్ను మనసుతీరా చూసుకోవాలి, ఆ తర్వాత...''

''ఆ తర్వాత?''

''తనివి తీరా..సుఖాన్ని అందుకోవాలి''

''చూస్తాగా''

''ఈరోజు నుండి మూడు రోజుల పాటు మా యింట్లో ఎవ్వరూ వుండరు. ఈరోజు ఆదివారం. సోమ, మంగళవారం నీవు కోరినట్లే ఉపవాస దీక్ష. బుధవారం నాడు మా యింటి కొచ్చి నా కోర్కె నెరవేర్చాలి. మాట తప్పవద్దు''

''ఓ.కె. అన్నా నుగా, భద్రాద్రి రాముడి ఎదురుగా వుండి అబద్ధం చెబుతానా'' మానస నొక్కి చెప్పింది.

''మోహన్ మాటల్లో పడి మరిచిపోయాం, చీకటి పడిపోయింది. చుట్టూ ఎవరూ లేరు. ఇక్కడ మనమే మిగిలాం'' లేచి నిలబడుతూ అంది మానస.

ఇద్దరూ లేచి నిలబడ్డారు.

గోదావరి గల గలల చిరుసవ్వళ్ల మధ్య, మసక చీకట్లో మనిద్దరమే వున్నామన్న భావన వయసులో వున్నవారికి మనసుల్లో అలజడి రేపడం సహజమే.

''మానసా!'' మోహన్ పిలిచాడు.

ఆ స్వరంలో కాంక్షతో కూడిన మత్తు నిండి వుందన్న సంగతిని మానస గ్రహించకపోలేదు.

అతని చేయి ఆమె భుజంపై పడింది. మరో చేయి ఆమె నడుంపై పడింది.

ఆమెను ఒక్క ఉదుటున దగ్గరకు లాక్కొని పెదవులపై ప్రగాఢంగా చుంబించాడు.

''మోహన్! ఏంటీ పని!'' మానస వారించబోయింది.

ఆమె నోరు వద్దని వారి స్తున్నా అతని నిశ్వాసాల వేడిమికి ఆమె ఒంటి కొలిమి అంటు కొంది. అతని స్పర్శ శరీరంలో విద్యుత్ ప్రకంపనాలను సృష్టిస్తు న్నది. అతని చేతులు ఆమె నడుము వంపులపై నుండి క్రిందకు జారిపోయి వెనుక వైపుగా కదులు తున్నాయి. అక్కడ కదులుతున్న రెండు చేతుల స్పర్శ, శరీరాన్ని మధురమైన నాదం కోసం సంసిద్ధం చేస్తున్నట్లుగా వుంది. ఆమె జఘన భాగంపై అతను కలుగజేసే ఒత్తిడి అతని శరీరంలో కోర్కె అంతా అక్కడే కేంద్రీకృతమైనట్లుందని ఆమెకు అన్పిస్తున్నది.

సరిగ్గా..అప్పుడు..

అతని కాళ్ళు ఆమె రెండు కాళ్ల మధ్య వేగంగా కది లాయి. బ్యాలెన్స్ తప్పి మానస కింద వెల్లకిలా పడిపో యింది. ఆమెను అతను ఆక్రమించబోతున్నాడు.

''అబ్బా..మోహన్..ఈరోజు ఏమైంది నీకు, మరీ ఇంత మోటుగానా..'' మానస అంటున్న మాటలను అతను పట్టించుకొనేట్లు లేదు.

ఆమె యెద ఎత్తులపై అతని చేయి నర్తి స్తోంది.

యెద ఎత్తులపై సరిగమలు మీటుతున్న ఆ చేయి మెల్లగా క్రిందకు దిగి వస్తూంది. మోకాళ్ళ వరకు యిప్పటికే అపభ్రంశమైన చీరను మరికాస్త పైకి జరిపే ప్రయత్నంలో వున్నాడు మోహన్.

''మోహన్, ప్లీజ్..వద్దు..ఇక్కడ..ఇలా.. వద్దు మోహన్, నీ కోర్కె తప్పకుండా తీరుస్తాను. ఇక్కడ కాదు బెడ్ రూమ్‌లో..'' చీరను పైకి జరు పుతున్న అతని చేయి పట్టుకుని అభ్యర్థించింది మానస.

మరీ ప్రయత్నిస్తే ఆమె కోపాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందనుకున్నాడో ఏమో అతను ఆప్రయత్నం నుండి విరమించుకున్నాడు.

''ఎప్పుడు మరి'' అతను ప్రశ్నించాడు. నిప్పులమీద నీళ్లు చల్లినట్లుగా వుంది అతని పరి స్థితి.

''బుధవారం రోజు, నీకు యిచ్చిన మాట ప్రకారం ఉదయం పది గంటలకల్లా నీవు కోరుకున్నట్లుగానే మీ యింటికి వచ్చి, మీ బెడ్‌రూమ్‌లో నీ కోర్కె తీరుస్తాను. ఆరోజు నీ యిష్టం'' అంది మానస.

## ఆనందం

**సినీతారల తమకు అనుకోని అవకాశాలొస్తే ఎంతో హేపీగా ఫీలవుతారు. మల్లికా షెరావత్ స్థానాన్ని ఇప్పుడు నేహాదుఫియా ఆక్రమించినట్టుంది. మర్డర్ చిత్రం తర్వాత మల్లికా అవకాశాల్ని నేహా ఎగరేసుకుపోయింది. 'డైరెక్టర్‌తో నాకు సత్సంబంధాలు న్నాయి. ఇండస్ట్రీలోకి కొత్తగా వచ్చినా నాకు అందరి దగ్గర మంచి తనం ఉంది. కాబట్టి ఎవరి అవకాశాల్నో నేను చేజిక్కుంచుకోవడం లేదు' అంటోంది. 'సినిమా కథ నచ్చకపోతే అది ఎలాంటి సినిమా అయినా నేను ఒప్పుకోను' అని కూడా నొక్కివక్కాణిస్తోంది నేహా.**



అతను ఆమెపై నుండి లేచి నిలబడ్డాడు. ఆమె లేచి చీర సవరించుకుంది.

★ ★ ★

బుధవారం ఉదయం తొమ్మిదిన్నర.

మానస కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు మోహన్. రెండు రోజులుగా ఏమీ తినని కారణంగా ఒళ్ళంతా నీరసం ఆవహిస్తోంది. మానస ఈ రోజు వస్తుంది. ఆమెను పూర్తి న్యూడ్‌గా చూడడమే కాదు, ఈ రోజు తన కోర్కెను తీర్చడానికి కూడా ఆమె గ్రీన్ సిగ్నల్ యిచ్చింది. మానస అందాలను ఇంకాసేపట్లో పూర్తి నగ్నంగా చూడబోతానన్న ఆలోచన అతనికి ఎక్కడ లేని జవసత్వాలను తెచ్చిపెడుతున్నది. వరండాలో కుర్చీలో కూర్చుని మెయిన్ గేట్ వైపు చూస్తూ కూర్చున్నాడు.

తొమ్మిది గంటల నలభై ఐదు నిమిషాలు.

ఫోన్ రింగయింది. మోహన్ లేచి నిలబడ్డాడు. ఫోన్ పెట్టిన టేబుల్ వైపుగా అడుగులేసాడు. అప్పుడర్థమైందతనికి. రెండురోజులుగా తిండి లేకపోతే ఏమవుతుందో. కళ్ళు బైర్లు కమ్ముతున్నట్లున్నాయి. నీరసంతో అడుగు ముందుకు పడడం లేదు. ఎలాగో ఫోన్ దగ్గరకు వచ్చి రిసీవర్ లిఫ్ట్ చేసాడు. అవతల మానస. యింట్లో ఎవ్వరూ లేరని ఆమెకోసమే ఎదురు చూస్తున్నానని మానసతో చెప్పాడు మోహన్. సరిగ్గా పది గంటలకల్లా వస్తానని చెప్పింది మానస. ఫోన్ పెట్టేసి వరండాలో వున్న సోఫాలో జారగిలపడ్డాడు మోహన్.

'మైగాడ్, ఈరోజు ఏం జరగబోతుంది, తనింత ఆశతో మానసను ఆహ్వానిస్తున్నాడు. తీరా చూస్తే శరీరం సహకరించే పరిస్థితే లేనట్లు వుంది..ఎలా..?' ఆలోచనగా కళ్ళుమూసుకున్నాడు మోహన్.

సరిగ్గా పది గంటలకల్లా మెయిన్ గేట్ తెరుస్తున్న చప్పుడైంది. కళ్ళు విప్పి చూసాడు మోహన్. మేచింగ్ శారీ, బ్లౌజ్‌లతో తలలో మల్లెపూలతో దేవలోక కన్యలా గేట్‌లో ప్రత్యక్షమైంది మానస. గేట్ లోపలి వైపు నుండి లాక్ చేయమని సైగ చేసాడు మోహన్. ఆమె గేట్ లాక్ చేసి వచ్చింది.

ఆ యిల్లు కొత్తగా యిల్లు కడుతున్న ప్లాట్స్‌లో వుంది. చుట్టు పక్కల దగ్గర్లో, ఇళ్ళు ఏవీ లేవు. అక్కడక్కడ వున్న యిళ్ళు యింకా కన్‌స్ట్రక్షన్ పూర్తి కాలేదు. పూర్తి ఏకాంతం.

మానస వరండాలో అడుగు పెట్టింది. మల్లెపూల పరిమళం ఒక్కసారిగా గుప్పుమంది.

''రా, మానసా నీకోసమే ఎదురు చూస్తున్నాను. నీకిచ్చిన మాట ప్రకారం రెండు రోజులుగా ఉపవాసం వున్నాను'' మానసను చూస్తూ అన్నాడు మోహన్.

''నీకు యిచ్చిన మాట ప్రకారం నేనూ వచ్చాను. మోహన్ లోపలికి రా'' ఆమె బెడ్‌రూమ్ వైపుగా నడిచింది.

ఆమెను అనుసరించాడు మోహన్.

మోహన్ బెడ్‌రూమ్‌లోకి ఎంటర్ కాగానే బెడ్‌రూమ్ డోర్ లోపలి నుండి లాక్ చేసింది మానస.

''మోహన్.. ఈరోజు నీ కోర్కె తీర్చడానికి సిద్ధమై వచ్చాను. బట్ ఒక కండీషన్'' ఆమె మోహన్ వైపు చూస్తూ ఆగిపోయింది.

ఏమిటన్నట్లుగా చూసాడు మోహన్.

''నీవు ఈ సోఫాలోనే కూర్చోవాలి. నేను నా దగ్గరకు రమ్మనే వరకు రావద్దు'' అంది మానస.

''అలాగే'' అన్నాడు మోహన్.

రూమ్‌లో జీరో లైట్ ఆన్ చేసి, ఫ్యాన్ స్విచ్ వేసింది. కిటికీ పూర్తిగా మూసివేసింది.

బెడ్‌రూమ్‌లో వున్న నిలువుటద్దం ముందుకు వెళ్ళి నిలబడింది.

ఈ అందాన్ని తొలిసారిగా తన ప్రియునికి వీక్షణ కానుకగా యివ్వనుంది. అతను తనకు కాబోయే భర్త. తనంటే అతనికి పిచ్చి ప్రేమ. కానీ ప్రేమలో పడి బాధ్యతను మర్చిపోతున్నాడు మోహన్. ఈ పందెం ద్వారా అతనికి ఓ జీవన సూత్రాన్ని తెలియజేయాలనుకుంది. మనిషికి సెక్స్, ప్రేమ అవసరమే. కానీ ఈ రెండింటి కంటే ముఖ్యమైంది ఆహారం. మనిషికి బ్రతుకు తెరువు ముఖ్యం. దాని తర్వాతే సెక్స్, మిగిలినవన్నీను. ఈ నిజాన్ని అతనికి తెలియ జెప్పేందుకే ఈ నిర్ణయం. తిండి వుంటేనే సెక్స్ కోసమైనా శరీరం సహకరిస్తుంది.

ఆమె అద్దం ముందు నుండి ఇటు వైపు తిరిగింది. ఎదురుగా సోఫాలో కూర్చున్న మోహన్‌కు, ఆమె అద్దం ముందు నిలబడి వుండడం వల్ల ముందు వెనుక వంపుసొంపులను ఒకేసారి వీక్షించే అవకాశం ఏర్పడింది.

''మోహన్, చూడాలనుందా..'' ఆమె కవ్వింపుగా అంది. మోహన్ తలెత్తి చూసాడు.

ఆమె బ్లౌజ్‌కు పమిట కొంగుకు పెట్టిన పిన్ తీసివేసింది. పైటకొంగును ఒక్క చుట్టు వెనక్కి తిప్పింది.

''మోహన్, గెట్ రెడీ. నన్ను పూర్తి న్యూడ్‌గా చూడాలన్న నీ కోర్కెను ఈరోజు తీర్చబోతున్నాను. నీవు ఈరోజు ఏది కోరినా కాదనను'' ఆమె మత్తుగా అంది. ఆమె చీరను మరో చుట్టు వెనక్కి తిప్పింది. మొత్తంగా చేతికి వచ్చిన చీరను పక్కన పడేసింది.

ఆమె ఇంత వేగంగా రంగంలోకి దిగుతుందని ఊహించని మోహన్ స్థాణువే అయాడు. ఆమె యెద అందాలవైపు అలానే చూస్తుండిపోయాడు. అతని మనసు వాంఛాపూరితమైంది. లేచి ఒక్క ఉదుటున ఆమెను కౌగిట్లో బంధించాలనుకున్నాడు. లేచే ప్రయత్నంలో వున్నాడు.

''మోహన్, నా కండీషన్ మర్చిపోయావా, నేను చెప్పిన దాకా నన్ను తాకవద్దన్నాగా, చూడాలన్నావుగా, ఈ మాత్రం దానికి టెన్షన్ పడితే ఎలాగా'' మానస నవ్వుతూ అంది.

అతను అలాగే సోఫాలో కూర్చుండిపోయాడు.

యెద ఎత్తులపై నుండి అతని కళ్ళు కొంచెం క్రిందకు దిగాయి. ఇక్కడ కూడా ఇంత అందం! ఆకర్షణ!! మొత్తంగా స్త్రీ ఒక అద్భుతం అనుకున్నాడు మోహన్. వర్తులాకారం తిరిగిన నాభి ప్రాంతం నది మధ్యలో సుడి గుండాన్ని తలపిస్తున్నది. అతనికి ఎంత చూసినా తనివి తీరడం లేదు.

ఈలోగా ఆమె చేతులు జాకెట్ హుక్స్‌పై కదిలాయి. హుక్స్ ఊడిన జాకెట్‌ను తీసి పక్కన పడవేసింది. ఇప్పుడు ఆమె ఒంటిపైన పెట్టీకోట్ బ్రా మాత్రమే వున్నాయి. బ్రా ఇంకా సాగలేక ఆగిపోయినట్లుంది. మీ యిద్దరి మధ్య నేనెందుకు అన్నట్లుగా పెట్టీకోట్ కిందకు జారడానికి సిద్ధంగా వుంది.

జీరోలైట్ వెలుగులో మానస అర్ధ నగ్న సౌందర్యాన్ని వీక్షిస్తున్న మోహన్‌లో కోర్కె ఉద్దీపితమవుతూ వుంది. అయినా రెండు రోజులుగా ఎలాంటి ఆహారం తీసుకోనందున, శరీరం మనసుకు తగ్గట్లు స్పందించే పరిస్థితిలో లేదని అతనికి యిప్పుడిప్పుడే అర్థమవుతున్నది. అది కోరికో, మత్తో, నీరసమో లేక ఈ మూడింటి కలగలుపో గాని తల దిమ్మెత్తిపోతోంది. మానస ఒక్కసారి మత్తుగా మోహన్ వైపు చూసింది.

''మోహన్ ఇంక మిగిలింది నీ పనే, ఈ దుస్తులను నీవే తొలగించుకో. నీకేం కావాలో చూసుకో. ఆపై నీ యిష్టం..'' మానస మత్తుగా పిలిచింది.

ఇప్పటివరకు ముందుగా అనుకున్న కండీషన్ ప్రకారం కూర్చొని వున్న మోహన్, ఆమె పిలుపుతో లేచి నిలబడడానికి ఉద్యుక్తుడయాడు. కానీ యిదేంటి, శరీరం ఏమాత్రం సహకరించడం లేదు. తలంతా మొద్దుబారిపోయింది. ఆమె కోర్కె తీర్చడం సంగతేమోగానీ, కనీసం నిలబడే పరిస్థితిలో కూడా తను లేడు. రెండు రోజుల ఉపవాసదీక్ష ఫలితమేనని అర్థమైందతనికి. లేచే ప్రయత్నం నుండి విరమించి అలానే సోఫాలో జారగిలపడ్డాడు.

పరిస్థితిని అర్థం చేసుకున్న మానస, తన దుస్తులను అందుకుంది. త్వర త్వరగా చీర చుట్టుకుంది. జాకెట్ హుక్స్ పెట్టుకుంది. మోహన్ దగ్గరగా వచ్చింది. ''మోహన్, నీరసంగా వుందా! ఆకలవుతోందా! సారీ మోహన్. నీ పరిస్థితి నాకర్థమైంది. తిండిలేని శరీరం, ఇంత కవ్విస్తున్నా సెక్స్‌కు సహకరించడం లేదు. ఇప్పుడైనా అర్థమైందా, మనిషికి ముందు కావాల్సిందేమిటో! ఈ సత్యాన్ని నీకు తెలియజేయడం కోసమే ఇదంతా'' మోహన్‌ను దగ్గరకు తీసుకొని అతని నుదుటిపై ముద్దిచ్చింది మానస.

ఆమె బ్యాగ్ నుండి యాపిల్ ముక్కలను తీసి టేబుల్‌పై పెడుతూ ఓ యాపిల్ ముక్కను మోహన్ నోటికందించింది.

''మోహన్ ఇది తిన్నాక, కడుపునిండా అన్నం తిను. నీ కోర్కె మన మొదటి రాత్రి తప్పక తీరుస్తాను. సిన్సియర్‌గా జాబ్ కోసం ట్రై చేయ్ వస్తాను మరి'' బెడ్‌రూమ్ డోర్ ఓపెన్ చేసి బయటకు నడిచింది మానస. ☆